# సుడిగుండం

మేకప్ రూంలోని లైట్లు కృత్రిమ వెన్నెలకల్పిస్తున్నాయి. "వెన్నెల"తో బాటు వేడినికూడా కల్పించుతుండడం వల్లనేగామాలు మంగేందిర ముఖంమీద చిరుచెమటలు పోసినై... చెమటకు కారణం ఆ వేడే కాదు... ఆగదిలో కాలు పెట్టటం అదే మొదటిసారి గావడంవల్ల కలిగిన కంపరంకూడా కొంతవరకు తళతళలాడే చెమట బిందువులకు బాధ్యత వహిస్తున్నాయి...

"నీపేరు" మేకప్ మేన్ నారాయణ అడిగాడు ఫేస్‌క్రీమ్‌సీసా మూత తెరుస్తూ...

"మంగేందిర" ఆవిడ తన జవాబులో సిగ్గు అభినయించింది.

వింతగానేవుంది పేరు, అనుకున్నాడు. మంజుల, రత్నకుమారి, ప్రభాదేవి,... యివన్నీ తనకు చిరపరిచితమైన పేర్లు... కానీ... మంగేందిర!...వింతైనపేరే!... ఈ పేరు తనింతకు పూర్వమెప్పుడన్నా విన్నాడా?...ఆలోచిస్తూ క్రీమ్‌సీసామూత నలాగే పట్టుకొని నిల్చుని పోయాడు. "యేమండీ? నాపేరు మీకు నచ్చలేదా?" అంటూ చిరునవ్వు విసిరింది...దాంతో నారాయణ ముఖం విరిసింది. "అహాహా! చక్కటిపేరు...ఉఁ...నిజంగా చక్కటి పేరు! నీ అంతటిచక్కని..."నారాయణ తడబడ్డాడు... మిగిలినమాటలు అతడి నోట్లోనే మిగిలిపోయాయి. సంభాషణ మార్చేద్దామనే ప్రయత్నంలో క్రీమ్ అందించాడు..." యీ క్రీమ్ పూసుకో! ఇదే మిటను కుంటున్నావ్? ... అసలైన సరుకు ... దీన్ని అందరికీ యివ్వను సుమా!... నీలాంటి కొందరికి మాత్రం ప్రత్యేకం!" మంగేందిరకు యీవిధమైన ప్రత్యేకతలు కొత్తగాదు.

"చాలమంచి వాళ్ళేమీరు!" మంగేందిర అన్నది వోరచూపుతో... నారాయణమీద ఆచూపు పనిచేసింది...అతడి కళ్ళు ప్రగాఢమైన దాహంతో ఆవిడ వొంపులుతిరిగి మిలమిలలాడే భుజాలు, కామాన్ని రెచ్చగొట్టే నడుంపైని వంపులు, పల్చని చీరలోంచి దోబూచులాడే శరీరం, అంతటినీ భావాలతో అతడి శరీరం గగుర్పొడిచింది...అలా తనని రెచ్చగొడుతున్న ఆ విగ్రహాన్ని తన రెండుచేతుల మధ్య యిరికించుకుని... ఆవొంపులు తన గుండెల్ని రాచుకొంటుంటే......

"నారాయణగారూ! పౌడర్!" అని మరో యెక్‌స్ట్రా కేకవేసేసరికి తనమైమరపాటునుంచి మేల్కొన్నాడు......ఆ తీయని వూహాలన్నీ పుటుక్కున తెగి పోయాయి.

"28 వ నంబర్ క్రీమ్!"

"27 వ నంబర్ పౌడర్!"

ఆపిలుపులు అతని మైకాన్ని పూర్తిగా చెదరగొట్టాయి... పౌడర్ అడిగిన యెక్‌స్ట్రా నుద్దేశించి, "నీ శరీరం రంగు కదిసరిపోదు... 30 వ నంబరు తీసుకో!" అన్నాడు...అవును! తనకు బాగా తెలుసు యేశరీరం రంగుకే పౌడర్, యేక్రీమ్ కావాలో...అదే యిన్నేళ్ల అనుభవంవల్ల తనుగడించిన ప్రజ్ఞ......



రచన : పి. శ్రీనివాసరావు

ఆ యెక్‌స్ట్రామాటలకు ముఖం చిన్నబుచ్చుకున్నది. వరుసగా అద్దాల ముందు కూర్చుని మేకప్‌లో నిమగ్నులైవున్న యెక్‌స్ట్రాలందరూ వొక్కసారి గొల్లుమన్నారు...గొల్లుమని నవ్వేయి వాళ్ళ ప్రతిబింబాలూను... ఆ నవ్వులు నారాయణ హృదయంలో గల్లున మ్రోగాయి...అందరూ తన కౌగిలిలో అలా నవ్వినవారే !

మూలన అద్దంముందు లిప్‌స్టిక్ పూసుకుంటున్న మంగేందిరను పరికించాడు... యెర్రగా వున్నాయి ఆ పెదవులు... అంత అందమైన ముఖంగానీ మంగేందిర ముఖం మేకప్ తర్వాత, ఆ లైట్ల కాంతిలో కొత్త సౌందర్యం తెచ్చుకున్నది...ఆ మేకప్ మీద అసలు మంగేందిర నూతన రూపం దాల్చింది...అదంతా తన ప్రతిభే!

మంగేందిర ఫిలిం స్టుడియోలో ప్రవేశించడం అదే ప్రథమం. ఫిలింతార కావాలని యెన్నాళ్ల నుంచో ఉవ్విళ్లూరుతున్నది...కలలు కంటున్నది...తనకలలు నిజమైనవని సంతృప్తి చెందబోతున్నది యిప్పుడిప్పుడు ... మాంబళంలో తన యిరుగుపొరుగు స్త్రీలు, తాము సినిమా ఎక్‌స్ట్రాలమని చెప్పుకుని విటుల దగ్గరనుంచి యెక్కువ సంపాదిస్తున్నారు... వాళ్లను చూస్తుంటే తనకెంత తలవంపు ! యిక తలెత్తుకు తిరగొచ్చు; నేనుకూడా ఎక్‌స్ట్రాని! దేవుడు తన ప్రార్థన యీనాటికి మన్నించాడు.

యిరుగు పొరుగు వాళ్లంతటి అందకత్తెనుగానా, అనుకుని యెన్నిసార్లు కించపడలేదూ ?... యదార్థంగా కుసుమ, బాల, రంభలా ?...

ఆఖరికి దేవదూతలా శ్రీహరివచ్చి అడిగింది. "నువ్వు సినిమాలో చేర్తావా?" అని...ఆ ప్రశ్నతో మంగేందిర ఆనందంతో గంతులు వేసింది చిన్నపిల్లలా... గంతులు వేసింది ఆవిడ హృదయం కూడాను. తన చిరకాలవాంఛ నెరవేరనుంది—అంతకంటే యింకేం కావాలి?...

"నీ కిరవై రూపాయలొస్తాయి..

పదిహేనునీకు...ఐదునాకు!...సరేనా?"
మంగేందిర కవన్నీ సంబంధంలేదు...తను
ముఖ్యంగా కోరడం యెక్స్ట్రా కావా
లని! డబ్బుకావాలనిగాదు.

మంగేందిర యీ నాటికి మేకప్
రూంలో అడుగుపెట్టింది. అడుగువేశాను
స్వర్గధామంలోనికి, అనుకున్నది... తన
జన్మలో యెన్నడూ చూచి యెరగని
దుస్తులు, సౌందర్య సాధనాలు, అక్కడ
చూచి, తనివి తీరాచూచి... పులకితు
రాలైంది ఆనందోద్వేగంలో...ఉల్లిపొర
లాంటి తనచీర, కొత్తరూపం పొందిన
జుత్తు, బ్రేసియర్ మూలాన కోణాలు
తీరిన కవ్వించే వంపులు, తననుచూచి తనే
మోహితురాలైంది...యెన్నడైనా, అంత
అందం తనలో వ్యక్తీకరించబడ్డదా?...
అద్దంలో ప్రతిబింబం మళ్ళీ మళ్ళీ చూచు
కున్నది...తన అందానికిక సాఫల్యం
కలగబోతోంది... ఆరోజు మనోహరం
తెచ్చిన ఆంగ్లపత్రికలోని తారకు, తనకూ
పోలికలేదూ?...ఆవిడ పేరేదో చెప్పా
డు...లానాటర్నర్ గామాలు... ముఖ్యం
గా ఆ గుండ్రని భుజాలు...అవును...
చాలా సామీప్యమున్నది సుమా!... యిక
తను మాంబళంలో రాణి...

* * *

వొర్తి వెధవకొంప ! యిక మీద మం
గేందిర ఆకొంపలో వుండగూడదు...
మాంబళం బస్సు టెర్మినస్ దగ్గరదిగి పాత
మాంబళంవైపు వెళ్ళేదోవలో వున్న తన
యింటికి పోతుంటే అందరూ "మంగేం
దిరలాంటి యెక్స్ట్రాయేమిటి ? యిక్క
డుండడమేమిటి"అని నవ్వరూ?...అసలు
ఆమంగేందిర, యిప్పటి మంగేందిర
కెక్కడా సంబంధంలేదు... ఆ చీకటి
కొట్లో, యెల్లాంటి నికృష్టుడితోనైనా,
నాలుగురాళ్ళకోసం, పడుకునేది...మాంబ
ళం వుడిపి హోటల్లోని సర్వర్ రాత్రి
పూట సాధికారంగావచ్చి తలుపుతట్టాడు,
"మంగూ! యీరోజు చాల చలిగా
వుంది...తలుపుతియ్!" ఆ యిల్లువాడి
బాబు సొమ్ములాగే!

"యీరోజు రాత్రికి నీకేం డబ్బులివ్వ
లేను...నేనింతగా చలితో, వెన్నెల
మూలంగా, బాధపడి పోతూంటే నీకు
జాలేయదూ? యేం వొరిగిపోదులే!"

వాడు తనకు, తనలాంటి వాళ్ళకూ,
హోటల్లో కాఫీ ఫలహారాలు వూరికే
యిస్తాడా ?

ఆ సైకిలు సాపు సింగు!...నల్లగా,
చమటోడుస్తో, గుండెలు చరుచుకుంటూ
వస్తాడు... "అరె మేరీజాన్! చూశావా
మన ఛాతీ? ... యీ ఛాతీచూసే ఆడా
ళ్ళందరు పడిఛస్తారు...ఐనా నీదగ్గరకే
యెందుకొస్తాను?... నువ్వంటేనాకు
ప్రాణం... హాయ్ దిల్! నిన్నుచూస్తే
చాలు!" అదీ వాడివరస!...

* * *

"మంగేందిరా! యింకా యిక్కడే
వున్నావెందుకూ? అందరూవెళ్ళారు...
పదా!" నారాయణ కేకతో మంగేందిర
భావనా ప్రపంచంలోంచి వులిక్కిపడి
లేచింది. తనకు జ్ఞాపకం వచ్చిన విషయాల
మీద కలిగిన అసహ్యం మూలంగా యేవో
కొన్ని పదాలు దొర్లినై...అవి తనమీదకే
దొర్లినవని నారాయణ అనుకున్నాడు...
అనుకుని మండిపడ్డాడు.

“నన్నేనా తిడుతున్నావ్?” అంటూ గద్దించాడు. దాంతో మంగేందిర పూర్తిగా యీ లోకంలోనికి దిగింది...

“తిడుతున్నానా?...ఆఁ! యేమిటి? ...వుహుఁ నేను యెవర్నీ తిట్టలేదు... సరే! యిదుగో వెళ్తున్నాను.”

వెళ్తూ వెళ్తూ మళ్లీ అద్దంలోకి తొంగి చూసింది.... తొంగిచూసింది అందమైన ప్రతిబింబం... కీర్తితన వేపు తొంగిచూస్తున్నదా?...ఆహ్వానిస్తున్నదా?... యెంత మారిపోయింది! కొత్త జన్మయెత్తిందా? తను యెంత అందంగా వున్నది...అవును అందంగా వున్నది వర్తమానసహితం... గతం అంతా మాయమైపోయింది మంచు తెరలా!...

సెట్ మీద కొచ్చేనరికి యేదో కొత్త లోకంలోనికి అడుగిడినట్లు వూహించుకున్నది మంగేందిర... అందరి చూపులు తనమీద ప్రసారితమవుతున్నాయో లేదో!... పెళ్లి సీన్ షూట్ చేస్తున్నారు కళ్లు మిరిమిట్లు గొలిపే ఆభరణాలు. చీర, ధరించి మెరిసిపోతూ కూర్చున్నది పెళ్లికూతురు... తను ఆ పెళ్లికూతుర్ని సింగారించి, సరసాలాడే చెలికత్తెలలో వొకతె... ఆవిడకళ్లు అదో మాదిరిగా వెలుగుతున్నయ్...

...మూడు సంవత్సరాలక్రితం తన వూళ్ళో పొరుగింటి శాంతకళ్లు ఆవిడ పెళ్లినాడు ఆనందంతో మెరిసిపోలేదూ? తను యెంతో వుల్లాసంగా, పాటలు పాడింది...గంతులు వేసింది...అవును... పెళ్లిహడావిడి, ఆ సంభ్రమం, ఆ వేడుకలు, చూస్తుంటే, తనకు పట్టరానిసంతోషం. లోలోపల యెప్పుడూ కోరుకునేది “నేనూ యెప్పుడీ మాదిరిగా పెళ్లికూతురినవుతాను? యెన్నడు యీ ముచ్చట్లు నేనూ అనుభవించేది” అని...కానీ తన కోరిక బెడిసికొట్టింది...తనను యెవడో వూపిరిలేని ముసలివెధవకు కట్టబెట్టారు...

సీతాపతితో అమాంతంగా లేచిపోయింది... మద్రాసు చేరారు వాళ్లిద్దరూ “మంగేందరా! నిన్ను పెళ్లిచేసుకుంటాను. పద పెద్దపట్నం పోదాం... మనకడ్డం వచ్చేవాళ్ళెవరూ వుండరు!” అట్లాగే వచ్చారు ... సంతోషంగా, మహాసంతోషంగా, కాలం గడపొచ్చు అనుకున్నారు ... పిచ్చిగా తిరిగారు, ట్రాముల్లో, గవర్నమెంట్ బస్సుల్లో యెలక్ట్రిక్ ట్రెయిన్లలో ... చూచారు చూడవలసినవన్నీ...అనుభవించారు కోరినవన్నీ... అయిపోయాయి డబ్బులు!

“ఛలో సత్రం ఖాళీచేయండి” అన్నాడు అది పసిగట్టి రామస్వామి సత్రంమేనేజర్ ...

తిరిగి తిరిగి శీతాపతిని గౌరవప్రదంగాని వుద్యోగం సంపాదించారు...యజమానికళ్ళు కామంగక్కాయి... సీతాపతిని వూళ్లమీద తిప్పుతున్నాడు... కాదంటే సీతాపతి వుద్యోగం వూడుతుంది. సరేనన్నది అందుకే!

సీతాపతి చాలాఅవస్థలుపడ్డాడు. అవస్థపడి, అవస్థపడి చివరకు ఒకరోజు మాయమయాడు. మంగేందిర నిలకడలేక తిరిగింది పట్టణమంతా. యే మగవాడు చూచినా, తన శరీరాన్ని కోరేవాడే!...వాళ్లతో పడుకుని, విసిగిపోయింది...భుక్తిమరి?...చేరింది చివరకు మాంబళం...

తనకున్న యౌవ్వనాన్ని రోజూ వొకడికి అందించి జీవిస్తున్నది.

*  *  *

తనేనా ఆ మంగేందిర?...ఆ హేయ జీవనం జ్ఞాపకం వొస్తూనే ఆమె శరీరం జలదరించింది... "పెళ్లికూతురు" అర్థం లేని నవ్వు నవ్వుతున్నది! అర్థంలేనినవ్వు నవ్వే ఆవిడే వాస్తవపదార్థం! గతమంతా వొక కల... చూపుకందీ అందని కల! దాన్ని మరిచిపోవాలి...యిక వర్తమానం భవిష్యత్తే తనకు కావాలి...

అందుకే మంగేందిర కంత ఆనందం! కీర్తిభవనం ద్వారాలు తెరుచుకుని వున్నాయి...ఆ పెళ్ళిదృశ్యం చూస్తుంటే పెళ్ళి కూతురుగావాలనే వాంఛ తనలో మళ్ళీ రేకెత్తింది...యెలాగో, యెందుకో చెప్ప లేదు...ఆ హోటలు సర్వీసు, సింగ్, యిత్యాదులనుంచి తను తప్పించుకోలేనని మరిచిపోయింది...

శ్రీహరి యీ ఆనందాన్ని చూచి ఆశ్చర్యపోయింది. "యేంసంగతి? సంతోషం పట్టలేకుండా వున్నావే? యేం దొరికిందేమిటి?...నారాయణ నీమీద కన్నేసాడా?...అయితే నీరొట్టె నేతిలో బడిందే!"

నారాయణ...హుం...అసహ్యం కన్న రచే నవ్వునవ్వింది మంగేందిర...

మేకప్ రూంలోని కెళ్ళీ మళ్ళీ అద్దం ముందు నిల్చుని, తన విగ్రహంకేసి సగర్వంగా చూచుకున్నది...చూచింది అన్ని కోణాలనుంచి తనరూపుని...అపురూపమైన ఆకారం అనుకొని వుబ్బిపోయింది. యీ మంగేందిరెక్కడ! ఆ నారాయణ యెక్కడ?...తను గొప్ప వధువు కాబోతుంటే... వెల్లుబికిన ఆనందంతో, నిరంతర ప్రాయంగా నృత్యంచేసి, నృత్యం చేసి, తీయని అలసటతో, తన ప్రియుడి చేతుల్లో వ్రాలిపోవాలి...తన చెవులకు ప్రియుడు మధురమైన ప్రేమభాష వినిపిస్తాడు..."మంగేందిరా!...నా రాణీ! నువ్వు యీ రోజెంత అద్భుతంగా వున్నావ్!" అని అభినందిస్తాడు...కళ్లు మూసుకున్నది పారవశ్యంలో...యెవరో మేకప్‌తో మిలమిలలాడే తన బుగ్గల్ని గిల్లారు అల్లరితనంగా..."నా రాణీ! నువ్వీ క్షణం యెంత అద్భుతంగా వున్నావ్!" అన్న మాటలు వినిపించాయి...కలా నిజమా?... తన ప్రియుడేనా!... కళ్ళు తెరిచింది... నారాయణ చేతులు తన దేహాన్ని పెనవేసుకుని వున్నయ్!

